విషయము:— 510 :

విషయము:— పనులు — ఇంజనీరింగు-II — నగరాభివృద్ధి సంస్థ — వాణిజ్య సముదాయములు బ్లాకు-I మరియు బ్లాకు-II పెదగంట్యాడలో నిర్మించుటకు మంజూరు చేయుట.

రిఫ:— నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెం. 330 తే॥ 20-9-84.

— — —

నగరాభివృద్ధి సంస్థ, ఉపాధ్యక్షులు పెదగంట్యాడ బ్లాకు-I మరియు బ్లాకు-II లో వాణిజ్యసముదాయమును నిర్మించుటకు పునః పరిపాలనా సంబంధిత ఆమోదమును అనగా రూ. 5·90 లక్షలు, రూ. 4·30 లక్షలకు వరుసగా బ్లాకు-I మరియు బ్లాకు-II కు, కాలములు, భీముకు బదులుగా రాతి కట్టడముతో పైన ఉదహరించిన నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెం. 330 తే॥ 20-9-84లో కట్టుటకు ఖాయపర్చడమైనది.

మరియు అదే సమయమున 14 షాపులను మాత్రమే ప్రస్తుతము నిర్మించుటకు ఆమోదించడము అయినది. ఆ ప్రకారముగా ఆ షాపులు ప్లాను లెవెలుకు వచ్చినవి. ఆ కట్టుచున్న షాపులను పరిశీలించు సమయమందు బ్లాకు-II కూడా కట్టుట గురించి నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఆ వేలం పెట్టుమనగా అన్ని వివరములతో ఆ వేలం పెట్టడము జరిగినది.

నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులువారు అన్ని షాపులకు డిమాండును బట్టి బ్లాకు-II లో కూడా షాపులు కట్టుపని ప్రారంభించమని ఆదేశించిరి.

ఇదివరలో బ్లాకు-II కి రూ. 4·30 లక్షలు పునః అంచనా విలువలు ఇచ్చుట, పైనుదహరించిన నగరాభివృద్ధి సంస్థ తీర్మానము నెం. 330 తే॥ 20-9-84లో ఇచ్చుట జరిగినది. పై పునః అంచనా విలువల వల్ల రూ. మొత్తము రూ. 6·55 లక్షలు మిగులు చూపడమైనది. సూపర్‌బజారు మరియు ఇతర దుకాణములకు డిమాండు వచ్చినది.

పై అన్నిటి వల్ల, బ్లాకు-II లో కట్టడము పని ప్రారంభించడమైనది. విషయమును నగరాభివృద్ధి సంస్థ ముందుంచడమైనది.

510. ఆమోదిస్తూ తీర్మానం చేయడమైనది.